లోకల్ బిడ్డ కావాలా..? పరాయివాళ్లు కావాలా..?

- బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవొద్దు
- ఆలోచించండి.. ఆశీర్వదించండి
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

బాబుల్‌గావ్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే షిండే

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 19: 'లోకల్ బిడ్డ కావాలో.. పరాయి వాళ్లు కావాలో నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలి.. నేను డోన్‌గావ్‌లో పుట్టాను.. మీకు అందుబాటులో ఉంటాను..' అని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. ఆయన మండలంలోని చిన్న తక్కడ్‌పల్లి, జగన్నాథ్‌పల్లి, లింగంపల్లి, విఠల్‌వాడి, విఠల్‌వాడి తండా, బాబుల్‌గావ్, పోచారం, పోచారం తండా గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుగ్గికోసం వచ్చే వాళ్లను నమ్మొద్దని సూచించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. చిన్న తక్కడ్‌పల్లి, పెద్ద తక్కడ్‌పల్లి, తుప్‌దాల్ గ్రామాల ప్రజల కోసం చిన్న తక్కడ్‌పల్లి – పెద్ద తక్కడ్‌పల్లి గ్రామాల మధ్య బ్రిడ్జిని నిర్మించామన్నారు. బాబుల్‌గావ్ గ్రామం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో ఉండేదని, వారి కోరిక మేరకు కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్‌గల్ మండలంలో విలీనం చేసినట్లు చెప్పారు. తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. వలసవాదులు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. లింగంపల్లి, బాబుల్‌గావ్, చింతల్‌వాడి, విఠల్‌వాడి తండా నుంచి సుమారు వంద మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా.. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండేరావు, సీనియర్ నాయకులు సతీశ్ యాదవ్, మండల కో-ఆప్షన్ మెంబర్ జషార్‌షా తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తాడ్వాయిలో..

ఓటమి భయంతోనే దాడులు

బీఆర్ఎస్ నాయకుల ధ్వజం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 19: తన వ్యక్తిగత సర్వేలతో గ్రాఫ్ పడిపోవడాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు బెంబేలెత్తిపోతున్నాడని, ఏం చేయాలో అర్థంకాక దాడులకు సిద్ధపడుతున్నాడని బీఆర్ఎస్ ఎల్లారెడ్డి, తాడ్వాయి మండల అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, మహిందర్‌రెడ్డి విమర్శించారు. ఎల్లారెడ్డి, తాడ్వాయిలోని పార్టీ కార్యాలయాల్లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గాంధారి మండలం గండివేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘర్షణ వాతావరణం సృష్టించడాన్ని పూర్తి స్థాయిలో ఖండిస్తున్నామని అన్నారు. అమెరికా బాబు అయిన మదన్‌మోహన్‌రావు రోజురోజుకూ తన ప్రాబవాన్ని కోల్పోతుండడాన్ని జీర్ణించుకోక గుండాలను ఏర్పాటుచేసుకొని రాయలసీమ ఫ్యాక్షనిజం మాదిరిగా భయానక వాతావరణాన్ని సృష్టించడం సరికాదన్నారు. కానీ ప్రజలు తెలివైనవారని, పరిస్థితిని గమనిస్తున్నారన్నారు. ఆయనకు వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైందని డిసెంబర్ 3వ తేదీన మదన్‌మోహన్‌రావును ఫ్లైట్ ఎక్కిస్తారన్నారు. ఎల్లారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీటీసీ ఊషాగౌడ్, సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు నాగం సురేందర్, రవీందర్ గౌడ్, రఘువీర్ గౌడ్, అరవింద్‌గౌడ్, పాల్దె నారాయణ, బైండ్ల పోచయ్య, లింగం, ఎడ్ల కిషన్, బబ్లూ, సంగని పోచయ్య తదితరులు పాల్గొన్నారు. తాడ్వాయిలో నిర్వహించిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, నాయకులు నారాయణ, వెంకట్‌రాంరెడ్డి, పౌరాజు, బాలయ్య, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక

దుర్గారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

నిజంసాగర్, నవంబర్19: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి అన్నారు. మండలంలోని మంగ్లూర్, నర్సింగ్‌రావ్‌పల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు విఠల్, సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, సర్పంచులు సాయిలు, స్వప్నా రమేశ్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పండరి, విఠల్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నీచ రాజకీయాలు మానుకోవాలి'

బిచ్కుంద, నవంబర్ 19: కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఫ్లెక్సీని కాంగ్రెస్ వారు చించివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇతర నియోజకవర్గం నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీకాంత్‌రావు నియోజకవర్గంలో అల్లర్లు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. షిండేను మరోసారి గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో ఎంపీపీ అశోక్‌పటేల్, ఏఎంసీ చైర్మన్ నాగ్‌నాథ్‌పటేల్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, డాక్టర్ రాజు, చేతన్, గణేశ్ గోండా, బొమ్మల్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆశీర్వదించండి

నిజాంసాగర్, నవంబర్19: తెలంగాణ రాష్ట్రం, జుక్కల్ నియోజకవర్గంలో 65 ఏండ్ల నుంచి కానరాని అభివృద్ధి కేవలం పదేండ్లలో చేశామని, మారుసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా, జుక్కల్ ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండేను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని జడ్పీ మాజీ చైర్మన్, రాష్ట్ర నాయకుడు దఫేదార్ రాజు అన్నారు. మహ్మద్‌నగర్ మండలంలోని గున్కుల్ గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు జుక్కల్ నియోజకవర్గం గురించి పట్టించుకోలేదని, దీంతో అధ్వానమైన రహదారులు, తాగునీటికి ఇబ్బందులు, వైద్యం అందక అవస్తలు ఉండేవన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన అనంతరం షిండే హయాంలో నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. మరోసారి షిండేను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నాయకులు కాశయ్య, మహేందర్, ఇఫ్తాకర్, మాలీష్ రాజు, సురేశ్, వెంకాగౌడ్, నరేశ్, మైత్రీ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గున్కుల్‌లో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

షిండేను గెలిపించాలని ప్రచారం

షిండే తరపున ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ నాయకులు

నిజాంసాగర్, నవంబర్19: కారు గుర్తుకు ఓటు వేసి మారోమారి జుక్కల్ ఎమ్మెల్యేగా హన్మంత్‌షిండేను గెలిపించాలని జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద, మద్నూర్, పిట్లం, నిజాంసాగర్ మండలాలకు చెందిన మైనార్టీ నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. నిజాంసాగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. హన్మంత్‌షిండేకు ఓటేసి గెలిపించుకుందామని అన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశలో చూసుకుందామన్నారు. బిచ్కుంద మండల నాయకులు కలీం పటేల్, అసద్‌అలీ, చావూస్, పిట్లం మండల నాయకులు కరీం, నయీం, ఇబ్రహీం, ఖుద్దూస్, నిజాంసాగర్ మండల నాయకులు హైమద్ హుస్సేన్, ఎజాస్, నజీర్, బాబు తదితరులు పాల్గొన్నారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్, కాశయ్య మహేందర్‌తో పాటు ఆయా నాయకులు ఆదివారం గడపగడపకూ ప్రచార కార్యక్రమాన్ని మమ్మరం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ షిండేను గెలిపించాలని కోరారు. మరోమారు కేసీఆర్‌కు ఓటు వేసి గెలిపిస్తే ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలతో పాటు మరెన్నో కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని అన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, SUNCHU SHIVA S/o. SUNCHU SHANKAR R/o. H.No.2-53, seethaipet, Dharpally, Nizamabad. T.S. Change my new name as SUNCHA SHIVA S/o. SUCNHA SHANKAR

NTZ-318621

CHANGE OF NAME

★I,GENTYALA RAVALI D/O GENTYALA SRINIVAS, R/o.H.No: 4-61/12, Saraswathi Nagar, Mamidipally, Armoor, Nizamabad. Changed My Name as RUQSANA BEGUM W/O SIRAJ UR RAHMAN

NTZ-318672

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+టీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

CHANGE OF NAME

★I, SUNCHU LAXMI R/o. H.No.2-53, seethaipet, Dharpally, Nizamabad. T.S. Change my new name as SUNCHA LAXMI W/o. SUCNHA SHANKAR

NTZ-318622

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాన్సువాడ శాఖ (01971)
బాన్సువాడ కామారెడ్డి జిల్లా
తెలంగాణ-503187

స్వాధీనతా ప్రకటన
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}
(స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు గతంలో ఆంధ్రా బ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలుపబడిన మొత్తం 27-06-2023 నాటికి రూ. 16,81,582/- (పదహారు లక్షల ఎనభై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత శ్రీ మాసాని అనిల్ కుమార్ రెడ్డి తండ్రి మాసాని రవీందర్ రెడ్డి, ఇంటి నం. 5-5-39, చమన్ స్ట్రీట్, బాన్స్‌వాడ-503187 & హామీదారు శ్రీ మాసాని రవీందర్ రెడ్డి తండ్రి మాసాని బలరామ్ రెడ్డి, ఇంటి నం. 5-5-39, చమన్ స్ట్రీట్, బాన్స్‌వాడ-503187 వారిని కోరుతూ 02-01-2020 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టపు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 17 నవంబర్ 2023న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 27-06-2023 నాటికి రూ. 16,81,582/- (పదహారు లక్షల ఎనభై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (e-AB) బాన్స్‌వాడ శాఖ ఛార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

గ్రామ పంచాయతీ బాన్స్‌వాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ బాన్స్‌వాడ మరియు జిల్లా రిజిస్ట్రార్-iv: నిజామాబాద్ పరిధిలో కామారెడ్డి జిల్లా, బాన్స్‌వాడ గ్రామం మరియు మండలం వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఏరియా విస్తీర్ణం 910 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్ టిటి రూఫ్ ఏరియా విస్తీర్ణం 1468 చదరపు అడుగులు, టిన్‌షెడ్ రూఫ్ ఏరియా విస్తీర్ణం 500 చదరపు అడుగులు మరియు ఆర్‌సిసి రూఫ్ లెవల్ నిర్మాణంలో ఉన్న ఏరియా విస్తీర్ణం 975 చదరపు అడుగులు, మొదటి అంతస్తు టిటి రూఫ్ ఏరియా 1066 చదరపు అడుగులు, ఫ్లాట్ విస్తీర్ణం 544.38 చదరపు గజాలు, ఇంటి నం. 5-5-39 కలిగిన ప్రస్తుతం గల నివాస భవనం. సరిహద్దులు: తూర్పు: ఎం.గంగారెడ్డి ఇల్లు, పడమర: చాకలి గంగారాం ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, ఉత్తరం: జిపి రోడ్డు

తేది: 17-11-2023
ప్రదేశం: బాన్స్‌వాడ

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.